


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 134 | 06-08-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## అవసరమైతే వందసార్లయినా అరెస్ట్ అవుతా

సినీ నటి త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యల వివాదంలో అరెస్టయి, విడుదలైన.. డీఎంకే సీనియర్ నేత, తమిళనాడు ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విడుదల అనంతరం తన తండ్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో ఉన్న ఫొటోను సోషల్ మీడియా 'ఎక్స్'లో షేరే చేసిన ఆయన.. రాజకీయ ఒత్తిళ్లకు తాను భయపడబోనని స్పష్టం చేశారు. 'నేను కలైంజర్ మనవడిని.. ఎంకే స్టాలిన్ కుమా రుడిని.. డీఎంకే కార్యకర్తను. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు.




# సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

**మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోండి..**
**కేంద్ర మంత్రిని కోరిన సీఎం**

ఢిల్లీ:

**సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎంపీలు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపు అంశంపై ఈ భేటీలో చర్చించారు. మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కోరారు. 148 మీటర్ల ఎత్తునకు గతంలోనే మహారాష్ట్ర అంగీకరించిదని సీఎం చెప్పారు.**

150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. 150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్ల లోపే ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని చెప్పారు. అంతకుముందు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖా పరమైన అనుమతులపై చర్చించారు.



## హర్మ్యూజ్ తెరవకుంటే అంతే సంగతులు

మరోమారు ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరిక

## తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర

**గోదావరి రివర్ బోర్డు ఎజెండాలో ఏపికి అనుకూల నిర్ణయాలు**

**18న జరిగే భేటీ ఉన్నా ఎందుకు నోరు మెదపడం లేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి హరీష్ రావు**

ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు లభించిన తర్వాత వాటిని సమీక్షించి రద్దు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో సాధించిన తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే దిశగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు.



## క్యుములోనింబస్ మేఘాల ప్రభావం

**భారీ వర్ర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ**

హైదరాబాద్,

క్యుమిలోనింబస్ మేఘాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశమున్నదని వెల్లడించింది. హైదరాబాద్ సహ 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా కామారెడ్డి, మేడ్చల్–మలాజిగిరి, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నల్లగొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ అయ్యింది. ఈ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురువొచ్చు. కాగా, గడిచిన 24 గంటల్లో 4 మండలాల్లో 11.56 సెం.మీ నుంచి 20.44 సెం.మీ మధ్య వర్షపాతం నమోదైంది. 6.45 సెం.మీ నుంచి 11.55 సెం.మీ మధ్య 40 మండలాల్లో, 1.56 సెం.మీ నుంచి 6.44 సెం.మీ మధ్య 281 మండలాల్లో వర్షపాతం నమోదైనట్టు వాతావరణ కేంద్రం తెలిపింది.

## సిఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన

షరతులతో అనుమతిచ్చిన ఎసిబి కోర్టు





## హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం

**నో అబ్జెక్షన్ ఫైర్ సర్వీస్ పత్రాలు ఇంటర్ బోర్డుకు సమర్పణ**

**8 ఇంటర్ కాలేజీలపై చర్యలకు ఆదేశం**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎనిమిది ప్రైవేటు కాలేజీలు.. రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేశాయి.

## తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం

**పోలీస్,ఫైర్, అంబులెన్స్‌కు ఇక ఒక్కటే నంబర్**

**సేవలను ప్రారంభించిన డిజిపి సివి ఆనంద్**




తెలంగాణలో డయల్ 112 సేవలు అందుబాటగులోకి వచ్చాయి. ఏ ఫిర్యాదుకైనా ఇక 112 ద్వారా సమాధానం వస్తుంది. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.



## తమిళనాట తొలి బడ్జెట్ ప్రవేశ పెట్టిన విజయ్ ప్రభుత్వం

**'అన్నన్ సీర్ తిట్టమ్'నకు బడ్జెట్‌లో రూ.812 కోట్లు కేటాయింపు**

**పథకం కింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీర**

## రాహుల్ గురించి మాట్లాడే అర్హత లేదు

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై సంపత్ విమర్శలు**

హైదరాబాద్,

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ డస్ట్ బిన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ టిష్యూ పేపర్ అంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే అర్హత ప్రవీణ్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. కేసీఆర్ కాళ్లు మొక్కి ఒకే పోస్టులో ఏడు సంవత్సరాలు ఉన్నారని ఆరోపించారు. ప్రవీణ్ కుమార్ జాతి ద్రోహి అని.. బీఎస్పీ పార్టీని కేసీఆర్ కాళ్ల దగ్గర పెట్టారని విమర్శించారు. ఐపీఎస్‌గా చేసిన వారు కూడా ఇలా ప్రవర్తించడం దారుణమని సంపత్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబ మాయమాటల మత్తులో ఆర్ఎస్ ప్రవీణ్ ఉన్నారని... ఆ కుటుంబానికి ఊడిగం చేస్తున్నారని దుయ్యబట్టారు.



## ఎట్టకేలకు దిగివచ్చిన మెటా

# అవసరమైతే వందసార్లయినా అరెస్ట్ అవుతా

### ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు: ఉదయనిధి

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

: సినీ నటి త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యల వివాదంలో అరెస్టయి, విడుదలైన.. డీఎంకే సీనియర్ నేత, తమిళనాడు ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విడుదల అనంతరం తన తండ్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో ఉన్న ఫొటోను సోషల్ మీడియా 'ఎక్స్'లో షేరే చేసిన ఆయన.. రాజకీయ ఒత్తిళ్లకు తాను భయపడబోనని స్పష్టం చేశారు. 'నేను కలైంజర్ మనవడిని.. ఎంకే స్టాలిన్ కుమారుడిని.. డీఎంకే కార్యకర్తను. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు. రైతుల కోసం పోరాడే క్రమంలో ఒక్కసారి కాదు.. అవసరమైతే వందసార్లు అరెస్ట్ అయ్యేందుకైనా సిద్ధమే. ప్రజాసేవను ఎలాంటి అణచివేత ఆపలేదు' అని ఉదయనిధి స్టాలిన్ తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. అంతకుముందు.. త్రిషా కృష్ణన్‌పై ఉధయనిధి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. దీంతో మంగళవారం(ఈనెల 4న) పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం సాయంత్రం విడుదల చేశారు. ఆ తర్వాత అధికార పక్షాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారాయన. రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం.. ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనను అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. తంజావూరులో తాను చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి అసత్య ప్రచారం చేశారని, తప్పుడు కేసులు బనాయించి రాజకీయంగా వేధించేందుకు యత్నించారన్నారు. అరెస్ట్ చేసిన సమయంలో తానేమాత్రం భయపడలేదని, మీడియా ఎదుట ఈ చర్యను హాస్యాస్పదంగా భావిస్తున్నానని చెప్పి మరీ పోలీసులతో వెళ్లానని తెలిపారు. తానెప్పుడూ పారిపోలేదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గబోనని చెప్పుకొచ్చారు ఉదయనిధి. లాగే గతంలో కరూర్ తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ.. అధికార పక్షంపై ఉధయనిధి విమర్శలకు దిగారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తన అరెస్ట్‌ను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన డీఎంకే కార్యకర్తలు, మిత్రపక్ష, ఇతర రాజకీయ పార్టీల నేతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# హర్మూజ్ తెరవకుంటే అంతే సంగతులు

### మరోమారు ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరిక

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా.. వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్‌ను హెచ్చరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే ఈ చర్చలు సాగుతున్నాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ

### నో అబ్జెక్షన్ ఫైర్ సర్వీస్ పత్రాలు ఇంటర్ బోర్టుకు సమర్పణ

### 8 ఇంటర్ కాలేజీలపై చర్యలకు ఆదేశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎనిమిది ప్రైవేటు కాలేజీలు.. రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేశాయి. హైడ్రా పేరును దుర్వినియోగం చేస్తూ నకిలీ ఫైర్ ఎన్‌వోసీలను సృష్టించిన కళాశాలలు.. వాటిని ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించాయి. ఈ విషయం గుర్తించిన అధికారులు దీనిపై విచారణ చేపట్టగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. దీంతో నకిలీ పత్రాలు సమర్పించిన ఎనిమిది ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఘటనపై లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఫోర్జరీ, నకిలీ పత్రాల సృష్టి తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హైడ్రా పేరుతో నకిలీ ఫైర్ నో అ÷-జబెక్షన్ సర్టిఫికెట్లు సృష్టించి ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు గుర్తించిన అధికారులు 8 ప్రైవేటు జూనియర్ కాలేజీలపై కేసు నమోదు చేశారు. ఈ పత్రాల ఆధారంగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నించినట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయడంతో లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో తెల్లాపూర్, చిక్కడపల్లి, ఎస్ఆర్ నగర్, మెహిదీపట్నం, బర్కత్‌పురా ప్రాంతంలోని 8 ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఈ ఫోర్జరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఆయా కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డుకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఇదే తరహాలో సమర్పించిన మరో 60 ప్రైవేటు కాలేజీ ఫైర్ ఎన్‌ఓసీలను కూడా అధికారులు స్క్రూటినీ చేస్తున్నారు. వాటి ప్రామాణికతపై విచారణ కొనసాగుతోందని, దర్యాప్తులో మరిన్ని అక్రమాలకు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# సిఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన

### షరతులతో అనుమతిచ్చిన ఎసిబి కోర్టు

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ ప్రత్యేక కోర్టు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం, ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యూకే, అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించేందుకు అనుమతించింది. ఇందుకోసం కోర్టు కస్టడీలో ఉన్న ఆయన పాస్‌పోర్టులను తాత్కాలికంగా విడుదల చేయాలని ఆదేశించింది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో విదేశీ పర్యటన చేపడుతున్నట్లు రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పాస్‌పోర్టులను తాత్కాలిక కస్టడీకి ఇవ్వడంతో పాటు విదేశీ ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన ఏసీబీ కోర్టు పిటిషన్‌ను పాక్షికంగా అనుమతించింది. విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూనే కోర్టు పలు షరతులు విధించింది. లక్ష వ్యక్తిగత బాండ్‌తో పాటు ఒక ష్యూరిటీ సమర్పించాలని ఆదేశించింది. విదేశీ పర్యటనకు సంబంధించిన పూర్తి ప్రయాణ వివరాలు, అక్కడ బస చేసే చిరునామాలు, సంప్రదింపు ఫోన్ నంబర్లు కోర్టుకు అందజేయాలని పేర్కొంది. అలాగే, సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్టులను తిరిగి కోర్టులో జమ చేస్తానని అఫిడవిట్ దాఖలు చేయాలని రేవంత్ రెడ్డిని ఆదేశించింది. ఆ అఫిడవిట్ సమర్పించిన అనంతరం ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారికి లేఖ రాసి పాస్‌పోర్టులను తాత్కాలికంగా అప్పగించాలని కోర్టు ఆదేశాల్లో పేర్కొంది.

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర

### గోదావరి రివర్ బోర్డు ఎజెండాలో ఎపికి అనుకూల నిర్ణయాలు

### 18న జరిగే భేటీ ఉన్నా ఎందుకు నోరు మెదపడం లేదు

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్,

ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు లభించిన తర్వాత వాటిని సమీక్షించి రద్దు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో సాధించిన తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే దిశగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. ఒక ఉద్యమకారుడిగా ఈ పరిణామాలను చూస్తుంటే తనకు కడుపు రగులుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు ఇచ్చిన ప్రాజెక్టులు రద్దు చేయాలనే ధైర్యం ఏపీకి ఎక్కడిదని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతులు తెస్తే.. ఆ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే, జీఆర్ఎంబీ ఎజెండాలో పెట్టాడు.కాళేశ్వరం, సీతారామ లాంటి 7 ప్రాజెక్టులు రద్దు చేయండి.. తెలంగాణ నోటికాడ ముక్క లాక్కోండని ప్రతిపాదించారు. దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. ఈనెల 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని జిఆర్ఎంబి సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీఆర్ఎంబీలో రెండు రాష్ట్రాలుంటాయి. కేంద్రప్రభుత్వం చైర్మన్‌గా ఉంటే.. ఓవైపు తెలంగాణ ఇంజనీర్లు, మరోవైపు ఏపీ ఇంజనీర్లు ఉంటారు.. జీఆర్ఎంబీలో ఈ ఎజెండా తయారవుతుంటే తెలంగాణ ఇంజనీర్లు ఏం చేస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒకవేళ తెలంగాణ ఇంజనీర్లు రేవంత్ రెడ్డికి చెప్పినా ఆయన పట్టించుకోలేదా..? అసలు ఈ ఎజెండా ఎట్లా వచ్చింది. ఇచ్చిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడిగే ధైర్యం ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కడిది. ఇది ఎజెండాలో పెట్టే జీఆర్ఎంబీకి ఎక్కడిది..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ అంటే ఎట్లా కనబడుతుంది మీకు. త్యాగాల పునాదుల మీద, పోరాటాల మీద సాధించుకున్న ఈ తెలంగాణ నీళ్ల కోసం జరిగిన ఈ ఉద్యమంలో కేసీఆర్ కష్టపడి 383 టీఎంసీల గోదావరి జలాలను మేం అనుమతులు తెచ్చినమన్నారు. తెచ్చిన అనుమతులు రద్దయితయా..? అని హరీశ్ రావు అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 ఏండ్లలో ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతి తేలేదు.. ఒక్క టీఎంసీకి కూడా మీకు క్లియరెన్స్‌లు తేలేదు. మీరొచ్చిన తర్వాత డీపీఆర్‌లు రిటర్న్ వచ్చినయి. సమ్మక్క బ్యారేజ్, పాలమూరు ఎత్తిపోతల పథకం డీపీఆర్ రిటర్న్ వచ్చింది. వార్ధా డీపీఆర్ రిటర్న్ వచ్చింది ఒక్కో ప్రాజెక్టు వాపసు వస్తున్నాయి. పైగా బీఆర్ఎస్ తెచ్చిన అనుమతులు రద్దు చేయాలనే ఎజెండా వచ్చింది. ఎంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇదని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టు 25న ఎంతో కష్టపడి సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు సాధించిందని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఉరి వేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా 47 టీఎంసీల సమ్మక్క సాగర్ ప్రాజెక్టును వదులుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోరగా, తెలంగాణ ప్రభుత్వం దానికి అంగీకరించిందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నీళ్లు వాస్తవానికి ప్రస్తుత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్ నగర్‌కు వెళ్తాయని, అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తాము ఈ అంశాన్ని లేవనెత్తిన రెండు రోజులకే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన ఏడు అనుమతులను రివ్యూ చేస్తామని కేంద్రం చెబుతున్నప్పటికీ బీజేపీ నేతలు ఏమాత్రం స్పందించకపోవడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భయపడి కేంద్ర మంత్రులు పెదవులు మూసుకుంటున్నారని, దీనిపై బీజేపీ వెంటనే స్పందించకపోతే తెలంగాణ ప్రయోజనాల కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. తెలంగాణలో ప్రస్తుతం చంద్రబాబు బంటు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే జీఆర్ఎంబీ అజెండాలో ఇలాంటి ప్రతిపాదనలు వస్తున్నాయని, ఒకవేళ కేసీఆర్ సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ లేదా కేంద్రానికి ఇంత ధైర్యం వచ్చేదా అని ప్రశ్నించారు. ఏపీ మూలాలు ఉన్న అధికారులు తెలంగాణ ఇరిగేషన్ శాఖలో బాధ్యతలు వహిస్తుండటం వల్లే ఇలా జరుగుతోందని ఆరోపించారు. జీఆర్ఎంబీ సమావేశ అజెండా నుంచి గోదావరి, బనకచర్ల అంశాలను తొలగించాలని, ఈ అజెండాను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై పార్లమెంట్‌లో ఉన్న కాంగ్రెస్ ఎంపీలు గళం విప్పాలని కోరారు. ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం రిట్, సూట్ పిటిషన్ల పేరుతో ఏడాది కాలంగా సమయం వృథా చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందాలతో గోదావరి, బనకచర్ల ప్రాజెక్టులకు ఒప్పుకున్నారని ఆరోపించారు. గోదావరి జలాల్లో తెలంగాణకు చట్టబద్ధంగా 960 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ, రాష్ట్ర హక్కులు కాలరాస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తూ బొమ్మలాగా కూర్చున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్ట్రానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయడమంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని మాజీ మంత్రి విమర్శించారు. గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదన్నారు. తెచ్చిన అనుమతులు కూడా ఇప్పుడు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతి ఇవ్వొద్దని ఏపీ చెబితే ఉఖీఓఃలో పెట్టారని మండిపడ్డారు. బనకచర్ల, మల్లన్నసాగర్ కడతారు కానీ.. సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దని హరీశ్ రావు ప్రశ్నించారు.

# తమిళనాట తొలి బడ్జెట్ ప్రవేశ పెట్టిన విజయ్ ప్రభుత్వం

### 'అన్నన్ సీర్ తిట్టమ్'నకు బడ్జెట్‌లో రూ.812 కోట్లు కేటాయింపు

### పథకం కింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీర

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. సీఎంగా విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకొచ్చిన తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి వ్యక్తమైంది. ఆర్థిక మంత్రి ఎన్. మేరీ విల్సన్ దీనిని సభ ముందుంచారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మహిళా సంక్షేమం, మౌలిక సదుపాయాలపై విజయ్ సర్కార్ ఈ పద్దులో ప్రధానంగా దృష్టిసారించింది. ఎన్నికల హామీల్లో భాగమైన 'అన్నన్ సీర్ తిట్టమ్'ను టీవీకే ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ప్రకటించింది. దానికింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీరను అందిస్తారు. ఈ పథకం కోసం రూ.812 కోట్లు కేటాయించారు. 2031 నాటికి ఐదు లక్షల మందికి కృత్రిమ మేధలో శిక్షణ ఇస్తామని ప్రకటించింది. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులకు ఈ శిక్షణ అందనుంది. వెట్రిథిరన్ ట్రైనింగ్ స్కీమ్ కింద దశలవారీగా లక్షమంది ఉద్యోగార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందనున్నారు. రూ.2వేల కోట్లతో విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్స్ అందించేందుకు వెట్రి ల్యాప్‌టాప్ స్కీమ్‌ను బ్జడెట్‌లో ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ కోసం ఈ ఏడాదికి రూ.300 కోట్లు కేటాయించారు. 'పుతియా పయనం-పుతియా వేగం' పథకం కింద 11వ తరగతి చదివే 5.3 లక్షల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందించనున్నారు. వాటితో పాటు హెల్మెట్లు, వాటిల్ బాటిళ్లు ఇవ్వనున్నారు. కుటుంబ పెద్దగా ఉన్న మహిళకు ప్రతినెలా రూ.2,500, ఏడాదికి ఉచితంగా 6 వంటగ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం, మహిళలకు అన్ని ప్రభుత్వ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం వంటి హామీలపై మాత్రం బడ్జెట్లో ప్రకటన రాలేదు.

# తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం

### పోలీస్,ఫైర్, అంబులెన్స్‌కు ఇక ఒక్కటే నంబర్

### సేవలను ప్రారంభించిన డిజిపి సివి ఆనంద్

హైదరాబాద్,

తెలంగాణలో డయల్ 112 సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఏ ఫిర్యాదుకైనా ఇక 112 ద్వారా సమాధానం వస్తుంది. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, టిజిఐసిసి నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్డ్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు. యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్‌లో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో జివికె వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

# ఎట్టకేలకు దిగివచ్చిన మెటా

### ప్రధాని మోడీకి జుకర్ బర్గ్ క్షమాపణలు

### కంటెంట్‌ల బూస్ట్‌కు డబ్బులు తీసుకున్నట్లు అంగీకారం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన వీడియో తొలగింపుపై మెటా దిగొచ్చింది. ఈ మేరకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్.. ప్రధాని మోదీకి బహిరంగ క్షమాపణలు చెప్పారు. సీఎస్ఏఎమ్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తిపై విచారం వ్యక్తం చేసిన మెటా.. కొన్ని రకాల కంటెంట్‌ను బూస్ట్ చేయడానికి భారీగా డబ్బులు తీసుకున్నట్టు అంగీకరించింది. అంతే కాకుండా తమ ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లను కూడా అంగీకరించింది. ప్రధాని మోదీకి సంబంధించిన జులై 23 నాటి వీడియోను తొలగించడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మెటాను పార్లమెంటరీ కమిటీ బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం సహా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మూడు రోజుల అల్టిమేటం జారీ చేసింది. ఈ మేరకు దిగొచ్చిన మెటా.. మోదీకి క్షమాపణలు చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు తాత్కాలికంగా తొలగించిన వ్యవహారం మెటాకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సమన్లు జారీ చేయడంతో మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైంది. దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మెటా గ్లోబల్ వ్యవహారాల అధికారి జోయెల్ కాప్లన్ నేతృత్వంలోని బృందం ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో సమావేశమైంది. అలాగే కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కూడా మెటా బృందం కలిసింది. జూలై 23న ప్రధాని నరేంద్ర మోదీ యువతను ఉద్దేశించి పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన వీడియోను ఫేస్‌బుక్ కొంతసేపు పరిమితం చేసింది. అనంతరం అది సాంకేతిక లోపం వల్ల జరిగిందని మెటా వివరణ ఇచ్చి పోస్టును పునరుద్ధరించింది. అయితే ఈ వివరణను కేంద్ర ప్రభుత్వం సరిపోదని స్పష్టం చేసింది. సమావేశంలో ప్రధాని పోస్టు వ్యవహారంతో పాటు ఇన్‌స్టాగ్రామ్‌లో పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్, ప్రకటనలు, కృత్రిమ మేధతో రూపొందించిన తప్పుడు సమాచార నియంత్రణ వంటి అంశాలపై కూడా కేంద్రం ప్రశ్నలు సంధించింది. ప్రముఖ వ్యక్తుల ధృవీకరించిన ఖాతాల్లోని పోస్టులను తొలగించే ముందు మరింత భద్రతా వ్యవస్థ ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. మెటా అల్గోరిథమ్ ఎలా పనిచేస్తోంది? పోస్టులు ఏ ప్రాతిపదికన తొలగించబడుతున్నాయి? భారత చట్టాలకు అనుగుణంగా వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? వంటి అంశాలపై కూడా ప్రభుత్వం వివరణ కోరింది. దేశ భద్రత, ప్రజా శాంతి వంటి అంశాలకు సంబంధించిన విషయాల్లో సోషల్ మీడియా వేదికలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ వీడియో తొలగింపును తీవ్రంగా పరిగణించిన పార్లమెంటరీ స్థాయి సంఘం మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. నిర్దేశిత గడువులో స్పందించకపోతే భారతదేశంలో మెటాకు లభిస్తున్న 'సేఫ్ హార్బర్' రక్షణను పునఃపరిశీలించే అవకాశం ఉందని హెచ్చరించింది. సోషల్ మీడియా సంస్థలు భారత చట్టాలను పూర్తిగా పాటించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మెటా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించినట్లు సమాచారం.



# ఏడుగురికి కారుణ్య నియామక పత్రాలు అందించిన కలెక్టర్



**కరీంనగర్, ఆగస్టు 5 (అక్షర కలం):**

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో కారుణ్య నియామకం కింద ఏడుగురికి ఉద్యోగాలు కల్పిస్తూ కలెక్టర్ చిత్రా మిశ్రా బుధవారం నియామక పత్రాలు అందజేశారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐదుగురిని జూనియర్ అసిస్టెంట్లుగా, ఇద్దరిని ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగం పొందిన వారు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వ సేవలో నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామకంలో వినేష్ (పశుసంవర్ధక శాఖ), అభిలాష్ (ట్రెజరీ) ఆఫీస్ సబార్డినేట్లుగా, వేల్పుల సుమలత (సీపీఓ కార్యాలయం), వకులాభరణం విషుంత (వర్క్స్ అండ్ అకౌంట్స్), రేహా ఫాతిమా (కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రి), కొల్ల రాజు, శ్రీలక్ష్మి (కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం) జూనియర్ అసిస్టెంట్లుగా నియమితులయ్యారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అక్షర కలం /ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**



సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ రూం సీల్ ను, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# .బోడేపూడి వేంకటేశ్వరరావు జీవితం నేటి తరానికి ఆదర్శం.

– సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు "పి.సోమయ్య"



**అక్షర కలం/ వైరా:**

వైరా: మధిర మాజీ ఎమ్మెల్యే బోడెపూడి వెంకటేశ్వరరావు 29వ వర్ధంతి వైరా పట్టణ సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత పి. సోమయ్య మాట్లాడుతూ బోడేపూడి వెంకటేశ్వరరావు నీతి, నిజాయితీకిని నిలువెత్తు రూపమని, ఆయన ప్రజా జీవితం నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శనీయమని కొనియాడారు. నిస్వార్థ రాజకీయాలకు, ప్రజా పోరాటాలకు ఆయన ప్రతీకగా నిలిచారని అన్నారు. బోడేపూడి వెంకటేశ్వరరావు ప్రత్యేకతలు ప్రజా సేవ: మధిర నియోజకవర్గం నుండి 1985, 1989, 1994 శాసనసభ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి, అసెంబ్లీలో సీపీఐ(ఎం) పక్ష నాయకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతు బాంధవుడు: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడిగా, ఎర్రజెండా నీడన రైతాంగం కోసం అనేక పోరాటాలు చేశారు. తాగు, సాగునీటి సాధన: మధిర ప్రాంతంలో సాగునీరు అందేలా కృషి చేయడంతో పాటు, 103 గ్రామాలకు సురక్షిత మంచినీరు అందించే బృహత్తర పథకానికి (తర్వాత బోడేపూడి సుజల స్రవంతిగా నామకరణం) ప్రధానకారకులుగా నిలిచారు. ఆదర్శ జీవితం: అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన సాదాసీదా జీవితం గడిపిన మహానీయుడు. బోడేపూడి వెంకటేశ్వరరావు జీవితం ప్రజలకు అంకితం చేశారు ఈ వర్ధంతి సభలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, తాళ్లపల్లి కృష్ణ, మెరుగు రమణ,, తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధం: పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి సైబర్ జాగృక్త దివస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు 'సురక్ష కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ' అనే ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నగరంలోని ఎస్ఆర్ జూనియర్



కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితాన్ని అపూర్వంగా సులభతరం చేసినప్పటికీ, అదే సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజల సొమ్ము, వ్యక్తిగత సమాచారం, గోప్యతపై దాడులు చేయడం ఆందోళనకరంగా మారిందన్నారు. నగదులావాదేవీల స్థానంలో యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, డిజిటల్వాలెట్లు, ఆన్లైన్ కొనుగోళ్లు, సామాజిక మాధ్యమాల వినియోగం విస్తరించడంతో సైబర్ నేరాలకు అవకాశాలు పెరిగాయని అన్నారు. సైబర్ నేరాల నివారణలో ప్రతి పౌరుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఒటీపీ, యూపీఐ పిన్, సీవీవీ సంఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదన్నారు. తెలియని లింక్ లను నొక్కకూడదన్నారు. ప్రతి ఖాతాకు వేర్వేరు బలమైన సంకేత పదాలను ఉపయోగించాలన్నారు. రెండు దశల ధృవీకరణ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.

# సమర్థవంతమైన ప్రజాపాలన దిశగా ప్రభుత్వం చర్యలు

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05:**

రాష్ట్రంలో సమర్థవంతమైన ప్రజాపాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం విదేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొమురంభీమ్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎసిపి వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల కోసం, ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీమ్ చేసిన వీరోచిత పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు చరిత్ర అందించేలా కొమురం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు కొరకు 20 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, జైపూర్ మండలంలో కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు కొరకు స్థల కేటాయింపుపై పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు, అర్హులకు రేషన్ కార్డులు అందించే చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక పథకాలు అమలు చేయడం



జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన లబ్ధిదారులకు నూతన పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింప చేయడం జరుగుతుందని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ పరిధిలో గల పెంకుటిళ్లను పరిశీలించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. చెన్నూర్ మండలంలో దాదాపు 1 వేయి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, మిగతావి పురోగతిలో ఉన్నాయని, నిబంధనల ప్రకారం నిర్మించిన ఇండ్లకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సిసి రోడ్లు, మురుగు కాలువ వ్యవస్థ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని, విద్యకు ఉన్న శక్తి అనిర్వచనీయమైనదని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్య కోర్సులను అందించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, జర్మన్ భాష నేర్పించి విదేశాలలో గల ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జైపూర్ మండల కేంద్రంలో కొమురం భీమ్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆదివాసి గిరిజనులు అడవి పై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ క్రమంలో వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అటవీ శాతాన్ని పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గత ఏడాది 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానంచేసిన చందావత్ రమేష్ బాబు

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతి పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది ఎస్ఎస్సి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చందావత్ రమేష్ బాబు బహుమతులను అందించారు. విజయలక్ష్మి విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కీర్తి శేషులు యాదమ్మ జ్ఞాపకార్థంగా వారి భర్త ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రకటించి బహుమతులను సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు,పాఠశాల



ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమా కుమారి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ
విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో, క్రమశిక్షణ కూడా అంతే ముఖం అని, విద్యార్థులు నిత్యం ప్రతి క్షణం లక్ష్యం వైపు ఉండాలని, జీవితంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ చాలా కీలకం అని, మీ జీవితం ఎలా ఉండాలి అని నిర్ణయం తీసుకునే అవకాశం ఇప్పుడే అని సర్పంచ్ రమేష్ బాబు అన్నారు. మంచి ఉపాధ్యాయులు మనకు ఉన్నారని, వారి పర్యవేక్షణలో ఇప్పుడు చదువుచున్న 10వ తరగతి విద్యార్థులు గత సంవత్సరం విద్యార్థుల కన్నా ఎక్కువ మార్కులు సాదించాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాన్ని శ్రద్ధగా విని ఆ చెప్పిన పాఠాలను ఇంటిదగ్గర మరలా చదివితే మెదడులో నిక్షిప్తం అవుతాయని పరీక్షల సమయంలో వాటిని చదివితే మరల గుర్తుకు వస్తాయని తద్వారా ప్రశ్నలకు జవాబు రాయడం ద్వారా మంచి మార్కులు సాధించవచ్చు అని ఆయన తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని లేని పక్షంలో విద్యార్థి అయోమయానికి గురి అవుతారని తద్వారా అనుకున్న మార్కులు సాధించలేమని ఆయన తెలిపారు. విద్యార్థులు ఒకరితో ఒకరు గొడవ పెట్టుకోవడం కానీ అసూయ, ద్వేషాలకు తావివ్వకూడదని క్రమశిక్షణతో మెలగాలని ఆయన చెప్పారు. పెద్దవారికి మర్యాద చిన్నవారికి ఆప్యాయతను చూపించాలని అప్పుడే మనమందరము సంతోషంగా ధైర్యంగా ఉండగలమని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కృష్ణారావు, సంతోష్,వనజ,గోపాల్ రావు,సింధు,మాథ్స్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత.----ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలు నిలబడతాయని, ఇది గొప్ప సేవ అని పేర్కొన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను వీడాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని జరగదని, పైగా కొత్త రక్తం ఉత్పత్తికి అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవ సమయాలు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం అవసరం ఎంతగానో ఉంటుందని, అటువంటి సమయంలో మనం చేసే ఒక రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి యువకుడు సంవత్సరానికి కనీసం రెండుసార్లు రక్తదానం చేయాలని, రక్తదానం ద్వారా మరొకరికి జీవితాన్ని ఇచ్చినంత తృప్తి మరెందులోనూ ఉండదని ఎమ్మెల్యే కోరం అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు రక్తదాతలుగా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో చెట్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకన్నబాబు, సీఐ తాటిపాముల సురేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ చంద్రశేఖర్, ఇల్లందు ప్రముఖ ఆర్థోపెడిక్ సీనియర్ డాక్టర్ హర్షవర్ధన్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు,పట్టణ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, నీలపు రమేష్, చిల్లా విజయభారతి నీరుడు ఉపేంద్ర, కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, ఆస్పత్రి సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో రాజకీయ పార్టీల సహకారం కీలకం.---- జిల్లా కలెక్టర్ అంకిత్.

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-**

మరణించిన, వలస వెళ్లిన, నివాసం మార్చుకున్న ఓటర్ల వివరాల ధృవీకరణకు సహకరించాలని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో రాజకీయ పార్టీల సహకారం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, నివాసం మార్చుకున్న (షిఫ్ట్ అయిన) ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు పొడిగించడంతో అదనపు సమయం లభించిందని, ఆ సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని మిగిలిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.
జిల్లాలో ఇప్పటివరకు నమోదైన పురోగతిని వివరిస్తూ, మొత్తం 9,96,198 మంది ఓటర్లకు సంబంధించి 8,60,051 ఎన్యూమరేషన్ ఫారాలు (86.33 శాతం) డిజిటైజ్ కాగా, 1,29,263 ఫారాలు (12.98 శాతం) అన్-కలెక్టబుల్‌గా నమోదయ్యాయని తెలిపారు. దీంతో డిజిటైజ్ చేసిన ఫారాలు, అన్-కలెక్టబుల్ ఫారాలు కలిపి మొత్తం 9,89,314 ఫారాల ప్రక్రియ పూర్తై జిల్లా 99.31 శాతం పురోగతి సాధించిందన్నారు. ప్రస్తుతం కేవలం 6,884 ఫారాలు (0.69 శాతం) మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
మ్యాపింగ్ పూర్తయిన ఓటర్ల వివరాలు నేరుగా ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటరు జాబితాలో చేరుతాయని తెలిపారు. అన్‌మ్యాప్డ్ కేసులను ప్రత్యేకంగా పరిశీలించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలో మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, నివాసాన్ని మార్చుకున్న ఓటర్ల వివరాలను ధృవీకరించి సంబంధిత ఆధారాలతో ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
ఏఎస్‌డీ, డీఎస్ఈ జాబితాలను మరోసారి పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు లేదా లోపాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరిగిందో లేదో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించాలని, అవసరమైతే రీ-వెరిఫికేషన్ నిర్వహించి లోపాలను సరిదిద్దేందుకు సహకరించాలని కోరారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, రీ-అరేంజ్‌మెంట్ ప్రక్రియను కూడా గడువులోగా పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు.
పాత, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలకు బదులుగా కొత్త భవనాలు అందుబాటులో ఉంటే వెంటనే సమాచారం అందించాలని, పాఠశాల పేరు లేదా భవనం మారిన సందర్భాల్లో సంబంధిత ప్రతిపాదనలు పంపాలని కోరారు. అలాగే 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు లేదా జనాభా మార్పులు అధికంగా ఉన్న ప్రాంతాలను రేషనలైజేషన్ కోసం ప్రతిపాదించాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తుండగా, ఆగస్టు 10లోగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై విచారణ, పరిష్కార ప్రక్రియ చేపట్టి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.
ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్‌కు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేసి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.
ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్,కాంగ్రెస్ పార్టీ శ్రీనివాసరెడ్డి, బిజెపి అండ్ కృష్ణ, శివ, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, సిపిఐ బాలరాజు ఇతర గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం !

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధికారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్య్ర ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్ధతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర

పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం



గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇవి కొన్ని హెచ్చరికలు మాత్రమే. అలాగే ఆత్మపరిశీలన చేసుకోవడానికి వచ్చిన అవకాశంగా బిజెపిలోని మిత్రద్వయం గుర్తించాల్సిన సమయమిది. దేశంలో పాలన బాగుందని తమకు తాము భుజాలు ఎగరేసుకుంటే సరికాదు. ప్రజలు ఏమనుకుంటున్నారో అన్నది తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా విద్యార్థుల కోణంలో విద్యారంగంలో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మార్పులను తీసుకుని రావాలి. యువత వీటికోసం ఎదురు చూస్తోంది. పన్నులు, ధరలు, విద్యారంగ దోపిడీ, వైద్యరంగంలో దోపిడీ గురించి సామాన్య ప్రజలు సైతం ఆగ్రహంగా ఉన్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించగలిగినవే. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రజలకు పాలనను చేరువ చేయగలిగే సమర్థతను ప్రదర్శించగలిగిన్పుడే బిజెపి మనుగడ కొనసాగుతుంది.

# సైబర్ మోసాలకు చెక్..!

## 'సురక్షా కా తిరంగా'తో 1,100 మంది విద్యార్థుల్లో చైతన్యం

### అప్రమత్తతే రక్షణ.. 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలి: జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 5. అక్షర కలం :**

రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పిలుపునిచ్చారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే 'సైబర్ జాగృక్తా దివస్' కార్యక్రమంలో భాగంగా "సురక్షా కా తిరంగా -- స్టే అలర్ట్, స్టే అవేర్, స్టే సైబర్ సేఫ్" సందేశంతో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్‌వీఎస్ వైద్య కళాశాలలో భారీ సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సాధారణ నేరాల కంటే సైబర్ మోసాలే ఎక్కువ మందిని బలితీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్, బ్యాంకు ఖాతా ఉండటంతో సైబర్ నేరగాళ్లు అత్యాధునిక పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. గత ఏడాది దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయలు సైబర్ మోసాల ద్వారా ప్రజలు కోల్పోయారని గుర్తు చేశారు.

**కొత్త కొత్త ఎత్తుగడలు.. జాగ్రత్త తప్పనిసరి**

నకిలీ పెట్టుబడి పథకాలు, స్టాక్ ట్రేడింగ్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్, క్యూ ఆర్ కోడ్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్‌లు, లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే ఆర్థిక నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. అధిక లాభాల ఆశ చూపించే సంస్థలను నమ్మే ముందు వాటికి ప్రభుత్వ




అనుమతులు ఉన్నాయా లేదా తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

**'డిజిటల్ అరెస్ట్' పేరుతో మోసపోవద్దు**

తాము పోలీసులు, సీబీఐ, ఈడీ లేదా కోర్టు అధికారులు అంటూ వీడియో కాల్స్ చేసి డబ్బులు డిమాండ్ చేసే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని హెచ్చరించారు. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయరని స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.

**మోసమైతే వెంటనే 1930కు సమాచారం**

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్కు సమాచారం ఇవ్వడంతో పాటు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. త్వరగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదు తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు.

**ప్రతిజ్ఞ.. పోస్టర్ ఆవిష్కరణ**

కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 1,100 మంది విద్యార్థులు సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ప్రతి విద్యార్థి కనీసం పది మందికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. అనంతరం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన అవగాహన వీడియోలను ప్రదర్శించి, 'సురక్షా కా తిరంగా' పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్, ఎస్‌వీఎస్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోషి, రూరల్ సీఐ గాంధీ నాయక్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, ఎస్ఐలు విజయ్, శ్రావణ్ కుమార్, రాఘవేందర్, రవి, కళాశాల అధ్యాపకులు, కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరోకు సకల కార్మికులు తరలిరండి

### కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ పిలుపు

**గండీడ్ .ఆగస్టు 5 .అక్షర కలం:**

గండీడ్ మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆగస్టు 10న నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ రాజగోపాల్, ఎంపీడీవో మంజులకు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కార్మికుల హక్కుల



పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ, పెన్షన్ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల ప్రమాద బీమా, వారి పిల్లలకు విద్యా స్కాలర్‌షిప్‌లు అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించి అదనపు పని గంటలను నిలిపివేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఈ నెల 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసనలో కార్మికులు, రైతులు, రైతు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కురుమూర్తి విజ్ఞప్తి చేశారు. అనంతరం కొమిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ డి.సుజాత, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజుకు కూడా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధగాలన్న, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పెంటయ్య, మండల గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షుడు బత్తుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జమ్మికుంట, ఆగస్టు 5 (అక్షర కలం):**

జమ్మికుంట మండలం మడిపల్లి, సైదాబాద్ గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆదిత్య--అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, హనుమకొండ శ్రీలక్ష్మీనరసింహ లూమినస్



ఆస్పత్రి వైద్యుల సహకారంతో జరిగిన శిబిరాల్లో 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుమల--వెంకటేష్, పుప్పాల రాజారం మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గ్రీష్మ, డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, తగినంత నీరు తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో 180 గ్రామాల్లో నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, దాదాపు రూ.2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆస్పత్రి పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05:**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి కోటపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్ మండలాల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చెన్నూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు



చేపడుతున్నామని, ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర అభివృద్ధి నిధులతో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ, నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖల అధికారులతో ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుత్తేదారులకు కేటాయించిన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే సంవత్సరం జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి పుష్కర ఘాట్ల ఏర్పాటు, అంతర్గత రహదారుల నిర్మాణం, ప్రజా సౌకర్యాల కల్పన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

**వీణవంక, ఆగస్టు5 ( అక్షర కలం ):**


వీణవంక మండలం ఎల్బాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అమెరికాకు చెందిన భారతీయ ఎన్ఆర్ఐ సేవా సంస్థ 'మనసేవదళ్ ఫౌండేషన్ ( యుఎస్ఏ )' అండగా నిలిచింది. పాఠశాలలో చదువుతున్న 81 మంది విద్యార్థులకు రూ.40,000 విలువైన స్పోర్ట్స్ డ్రెస్‌లను ఉచితంగా అందజేశారు..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. పావని, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తిరుమల చేతుల మీదుగా విద్యార్థులకు ఈ దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు, వారిని ప్రోత్సహించేందుకు మనసేవదళ్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. గత



నాలుగు సంవత్సరాలుగా ఈ సంస్థ ఎల్బాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిరంతరం స్పోర్ట్స్ డ్రెస్‌లు, క్రీడా సామగ్రిని అందిస్తూ తోడ్పాటునందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి, ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదించి సమన్వయం చేసిన కడవెరుగు సత్యం కృషిని సభలో ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, బల్బీర్, మహేందర్, నర్సింహారెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు..

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# కామన్వెల్త్ గేమ్స్‌లో మెరిసిన సీమా కళీరామన్

## మహిళల డిస్కస్ త్రో విభాగంలో కాంస్య పతకం

## భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం




గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో మహిళల డిస్కస్ త్రో విభాగంలో సీమా కాంస్య పతకం సాధించి, భారత అథ్లెటిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ బాస్కెట్‌బాల్, జావెలిన్ త్రో క్రీడాకారుడి కుమార్తె అయిన ఈ 27 ఏళ్ల అథ్లెట్, కామన్వెల్త్ వేదికపై అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలిచారు. ఈ టోర్నీలో భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం ఇది. ఈ పోటీలో సీమా ప్రయాణం సులువుగా ఏమీ సాగలేదు. మొత్తం ఆరు ప్రయత్నాల్లో పలుమార్లు డిస్కస్ పక్కనే ఉన్న నెట్‌కు తగలడంతో నాలుగు త్రోలు ఫౌల్ అయ్యాయి. అయినప్పటికీ, ఒత్తిడికి లోనుకాకుండా కేవలం రెండు చెల్లుబాటు అయ్యే త్రోలతోనే తన నిలకడను చాటుకుని, కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. క్రీడా రంగంలో సాధారణంగా పెళ్లి, ప్రసూతి తర్వాత మహిళా అథ్లెట్ల కెరీర్ ముగుస్తుందనే అభిప్రాయం ఉంటుంది. కానీ సీమా విషయంలో 'మాతాత్వం' ఒక అడ్డంకిగా కాకుండా, ఆమె కెరీర్‌ను సరికొత్త మలుపు తిప్పిన అంశంగా మారింది. 2022లో ఆమె కుమారుడు రుద్ర జన్మించకముందు సీమా వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన 48.08 మీటర్లుగా ఉండేది. ప్రసూతి విరామం తర్వాత 11 నెలల పాటు క్రీడలకు దూరంగా ఉన్న ఆమె, 2024లో బలమైన పునరాగమనం చేసి తన మార్కును 57.19 మీటర్లకు మెరుగుపరుచుకున్నారు. ఈ ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా 59.73 మీటర్ల దూరానికి డిస్కస్ విసిరి కెరీర్ బెస్ట్ రికార్డును నమోదు చేశారు.మె భర్త, కోచ్ రవీందర్ కళీరామన్ కూడా జాతీయస్థాయి (యు–18, యు–20) డిస్కస్ త్రో ఛాంపియన్ కావడం విశేషం. ఆయన శిక్షణలోనే సీమా శిక్షణ పొందుతున్నారు. ఒకవైపు క్రీడల్లో రాణిస్తూనే, భివానీలోని చౌదరి బన్సీలాల్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. సీమా కామన్వెల్త్ పతక ప్రయాణం అనేక ఆటంకాలతో సాగింది. తీవ్రమైన మోకాళ్ల గాయం కారణంగా ఆమె దాదాపు మూడు సంవత్సరాలకు పైగా క్రీడలకు దూరమయ్యారు. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న వేళ, పట్టుదలతో పునరావాసం పొంది, మళ్లీ జాతీయస్థాయిలో వెలుగులోకి వచ్చారు. 2025 జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన సీమా, ఆ తర్వాత జాతీయ టైటిల్‌తో పాటు 2026 సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ విజయాల పరంపర ఆమెను 2026 ఆసియా గేమ్స్ మరియు కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక అయ్యేలా చేసింది. గాయం నుంచి కోలుకుని, అమ్మగా మారి, పరిశోధకురాలిగా కొనసాగుతూ అంతర్జాతీయ పతకాన్ని ముద్దాడిన సీమా కళీరామన్ విజయం.. కష్టాల్లోనే ఛాంపియన్లు తయారవుతారని మరోసారి నిరూపించింది.


# కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విశ్వరూపం

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విజయ పరంపర కొనసాగుతోంది. శనివారం జరిగిన బాక్సింగ్ ఈవెంట్లలో ఇద్దరు బాక్సర్లు.. నిమిషాల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. మొత్తంగా సుమారు గంట వ్యవధిలో భారత బాక్సర్లు మూడు పతకాలు సాధించి క్రీడాభిమానులను మురిపించారు. మహిళల విభాగంలో ప్రీతి పవార్ , జైస్మిన్‌లు పసిడి పతకాలతో మెరవగా, పురుషుల విభాగంలో జాదుమణి సింగ్ రజత పతకాన్ని ముద్దాడి భారత్ పతకాల పట్టికను మరింత ముందుకు తీసుకెళ్లారు. మహిళల విభాగంలో 22 ఏళ్ల యువ బాక్సర్ ప్రీతి పవార్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ పోరులో చురుకైన కదలికలు, శక్తివంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడి విజయాన్ని అందుకుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్ 2026 బాక్సింగ్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని అందించిన బాక్సర్‌గా ప్రీతి పవార్ నిలిచింది. ఫైనల్‌లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోను ప్రీతి 5–0 తేడాతో మట్టికరిపించింది. దీంతో ప్రీతి పవార్ ఫైనల్ మ్యాచ్‌ను వన్ సైడ్ చేసేసింది.ప్రీతి ఇచ్చిన జోష్‌తో బరిలోకి దిగిన ప్రపంచ ఛాంపియన్, ఆర్మీ బాక్సర్ జైస్మిన్ లంబోరియా తన అనుభవాన్నంతా ఉపయోగించి రింగ్‌లో ప్రత్యర్థికి చుక్కలు చూపించింది. పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఏకపక్షంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌పై జైస్మిన్ ఏకంగా 5–0 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. జైస్మిన్ సాధించిన ఈ విజయంతో కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారతదేశం సాధించిన మొత్తం స్వర్ణ పతకాల సంఖ్య 7కు చేరుకుంది. మరోవైపు పురుషుల ఫైనల్లో పోరాడిన భారత బాక్సర్ జాదుమణి సింగ్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో చివరి వరకు పోరాడినప్పటికీ, స్వల్ప తేడాతో విజయాన్ని చేజార్చుకొని రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. మొత్తంగా గంట వ్యవధిలోనే భారత్ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది.

# 23 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్..

వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి సంబంధించిన 12 వేదికల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) అధికారికంగా ప్రకటించింది. 2027 వన్డే ప్రపంచకప్ టోర్నీకి సౌతాఫ్రికాతో పాటు జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ వన్డే సిరీస్‌లో మొత్తం 57 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ 57 మ్యాచ్‌లు 12 వేదికల్లో జరగనున్నాయి. ఇందులో సౌతాఫ్రికాలో 8 వేదికలు, జింబాబ్వేలో 3, నమీబియాలో ఒక వేదికను ఐసీసీ ఖరారు చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం పూర్తిగా కొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ 7 వంటి రౌండ్లను చేర్చారు. అంతర్జాతీయ వన్డేల్లో 12 నుంచి 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సూపర్ సిరీస్ క్వాలిఫయర్స్‌లో ఆడుతాయి. ఇందులో గెలిచిన ఒక జట్టు మాత్రమే ప్రపంచకప్ లీగ్ దశకు అర్హత సాధిస్తుంది.ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. ప్రతీ గ్రూప్‌లో 6 జట్లు ఉంటాయి. తమ గ్రూప్‌లో ఇతర జట్లతో ఒక్కోసారి తలపడుతాయి. ఇలా లీగ్ దశలో మొత్తం 30 మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతీ గ్రూప్ నుంచి టాప్ –3 టీమ్స్.. అలాగే రెండు గ్రూప్‌ల్లో కలిపి మెరుగైన ప్రదర్శన కనబర్చి మరో జట్టు సూపర్–7 దశకు అర్హత సాధిస్తోంది. సూపర్ 7లో రౌండ్ రాబిన్ పద్ధతిలో మొత్తం 21 మ్యాచ్‌లు జరుగుతాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక








## 9న మహేశ్ బాబు పుట్టిన రోజు

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నెల ఆగస్టు వచ్చేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 9న మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో సందడి నెలకొంటుంది. ఈసారి కూడా అభిమానులు ఎస్ఎస్ఎంబీ మంత్ పేరుతో సెలబ్రేషన్స్ ప్రారంభించగా, అందరి దృష్టి ఇప్పుడు ఒకే విషయంపై ఉంది.. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా నుంచి ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ వస్తుందా అని చూస్తున్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. అడ్వెంచర్ నేపథ్యంలో భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆసక్తి నెలకొంది. మహేష్ బాబు కూడా ఈ సినిమా కోసం పూర్తిగా కొత్త లుక్, ప్రత్యేకమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపించనున్నట్లు సమాచారం. చిత్ర బృందం ఇప్పటికే సినిమా షూటింగ్‌లో కీలక భాగాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మరికొన్ని భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా లుక్ గోప్యంగా ఉండేలా రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, అందుకే మహేష్ బాబు ఇటీవల కాలంలో పబ్లిక్ ఈవెంట్లకు కూడా చాలా తక్కువగా హాజరవుతున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన పోస్టర్, టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా 'వారణాసి' నుంచి ప్రత్యేక అప్‌డేట్ ఉంటుందనే ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# టాక్సిక్ ట్రైలర్ 8న గ్రాండ్‌గా విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్ గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బ్జడెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్ ను వచ్చే ఆగస్టు 8 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ (మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్)సంయుక్తంగా అత్యంత భారీ బ్జడెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.



# వారణాసి వాయిదా ప్రచారాలకు చెక్

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మెగా ప్రాజెక్ట్ వారణాసిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వాయిదా ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సినిమా ప్రకటించిన తేదీకే విడుదల కానుందని చిత్ర యూనిట్‌కు చెందిన విశ్వసనీయ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు స్టార్‌ల కలయికతో పాటు రాజమౌళి దర్శకత్వం కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృత స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా విడుదల తేదీ మారొచ్చని ప్రచారం జరిగింది. అయితే చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం అలాంటి పరిస్థితి ఏదీ లేదని, సినిమా ముందుగా ప్రకటించినట్లుగానే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని సమాచారం. ఇప్పటికే కీలక షెడ్యూళ్లు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చిత్రబృందం పని చేస్తోందని తెలుస్తోంది. 'వారణాసి' విడుదలకు ఇంకా 250 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అభిమాను ల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రాజమౌళి ప్రతి సినిమాను అంతర్జాతీయ స్థాయిలో రూపొందించే తీరు, మహేష్ బాబు తొలిసారి ఆయన దర్శకత్వంలో నటిస్తుండటం, ప్రియాంక చోప్రా రీఎంట్రీ వంటి అంశాలు ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. భారీ బ్జడెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టుకు తీసుకెళ్తుందనే అంచనా

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సంక్షేమ హాస్టళ్లలో రక్షణ ఏదీ.?

## విద్యార్థుల వరుస అదృశ్యాలపై ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యు ఆగ్రహం

## అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎస్సి డిడి కార్యాలయం వద్ద ధర్నా





ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపం, తీవ్ర నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు వరుసగా అదృశ్యమవుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. హాస్టల్ సంక్షేమ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల జిల్లా సంక్షేమ హాస్టళ్ల అధికారి కార్యాలయం ఎదుట బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, హాస్టళ్లలో కనీస పర్యవేక్షణ కరువైందని విమర్శించారు. వార్డెన్లు, బాధ్యతాయుతమైన అధికారులు విద్యార్థులకు చదువు, భవిష్యత్తుపై అవగాహన కల్పించడంలోనూ, వారికి అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వడంలోనూ పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులు బయట తిరుగుతున్నా, సోషల్ మీడియా ప్రభావానికి లోనవుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ?విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని సస్పెండ్ చేయడమో లేదా బదిలీ చేయడమో చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రస్థాయిలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, పిడిఎస్ యు రాష్ట్ర నాయకుడు ఇందూరు సాగర్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి పవన్, నాయకులు కొండేటి మురళి, మహమ్మద్ సోయల్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబినగర్ అంగన్‌వాడీ కేంద్రం – 6 లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పంజాల శ్రీనివాస గౌడ్ హాజరై, చిన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రసవించిన అరగంటలోపే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టాలని సూచించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత పోషకాహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్ట వినోద్, సోమ శివకుమార్ మరియు అంగన్వాడి టీచర్లు హైమావతి, రజిత, విజయలక్ష్మి, గర్భిణులు, చిన్నారుల తల్లులు పాల్గొనడం జరిగింది.

# గాంధీ జయంతి నాటికి చెత్తరహితంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ ---జిల్లా కలెక్టర్ ఆదేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



గాంధీ జయంతి (అక్టోబర్ 2) నాటికి మిర్యాలగూడను చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో



శానిటేషన్, తాగునీరు, ఆస్తి పన్ను వసూళ్లు, ప్లాస్టిక్ నిషేధం మరియు 'నక్ష' సర్వే పనులపై సమీక్షించారు. ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్త వేరుగా సేకరించాలి. అక్టోబర్ 2 నుండి ప్రతి ఇంటా 4 రకాల చెత్త బాక్సులు ఏర్పాటు చేయాలి. బహిరంగ వ్యర్థాలు, చికెన్/చేపల మార్కెట్ చెత్తను క్రమపద్ధతిలో డిస్పోజ్ చేయాలి. చెత్త వేస్తే పెనాల్టీ విధిస్తారు. ప్రతీ శు క్రవారం "ఫ్రైడే డ్రైడే" నిర్వహించాలి. నిత్యం ఫాగింగ్ చేపట్టాలి.

? బయోడిగ్రేడబుల్/బట్ట సంచులు వాడాలి. హెచ్చరించినా వినని షాపులను సీజ్ చేస్తారు. జవాన్లు, సిబ్బందికి ఆన్‌లైన్ అటెండెన్స్ తప్పనిసరి. వార్డు అధికారులు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి, వార్డు ప్రొఫైల్ నిర్వహించాలి. నక్ష కార్యక్రమం కింద ఆర్ఓఆర్ ఎంట్రీలు వేగవంతం చేయాలి. అమృత్ పథకం కింద తాగునీటి ఓహెచ్ఎస్ఆర్‌లను డిసెంబర్ లోపు పూర్తి చేయాలి. ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.?ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, విద్యుత్ స్తంభాలు, వై జంక్షన్ల ఏర్పాటు మరియు ఆక్రమణల తొలగింపుపై దృష్టి పెట్టాలని సూచించారు. కాగా, అంతకుముందు కలెక్టర్, ఎమ్మెల్యేలు ప్రాంతీయ వైద్యశాలలో వికలాంగుల నిర్ధారణ కేంద్రం, ఊయల కేంద్రాన్ని ప్రారంభించి పేషెంట్లను పరామర్శించారు.

# గొల్లపల్లిలో రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే బాలు నాయక్

## ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తాం:



అక్షరకలం దేవరకొండ:

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. బుధవారం దేవరకొండ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. విబి-గ్రామ్‌జీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి, రూ.5 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పర్యటించి రోడ్లు, తాగునీరు, మురుగునీటి పారుదల తదితర స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, నాయకులు లోకసాని శ్రీధర్ రెడ్డి, గండు రవి, దొంతినేని జానకిరామారావు, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, చల్లమల విజయ్, జూలూరు గిరి, గౌని సత్యనారాయణ, దొంతినేని వెంకటరమణ, వైఎస్ కర్ణాకర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకొండ డిపో నుంచి 'పుణ్య క్షేత్ర దర్శిని' ప్రత్యేక బస్సులు

అక్షరకలం దేవరకొండ:



ఆషాఢ, శ్రావణ మాసాల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో 'పుణ్య క్షేత్ర దర్శిని' పేరిట ప్రత్యేక డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ విజయకుమారి తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వేములవాడ, కొండగట్టు, భద్రాచలం, విజయవాడ, శ్రీశైలం/సోమశిల, పండరీపూర్, మంత్రాలయం, గాణగాపూర్ తదితర ప్రాంతాలకు ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కనీసం 30 మంది భక్తులు ఉంటే వారు కోరుకున్న ఆధ్యాత్మిక ప్రాంతాలకు రీజనబుల్ ఛార్జీలతో ప్రత్యేక బస్సు కేటాయిస్తామని వెల్లడించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9848847419 ఫోన్ నంబర్‌లో గానీ, డిపోలో గానీ సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థినులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

బుధవారం ఎర్రవల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న విద్యా బోధన,వసతి,భోజన సౌకర్యాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటశాల, భోజనశాల తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, బోధన విధానం, ఆరోగ్య పరిరక్షణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు, పరిశుభ్రమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి అధికారి బాధ్యతని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను ప్రతిరోజూ పరిశీలిస్తూ, సమయానికి పోషకాహారంతో కూడిన భోజనం అందించాలన్నారు. తాగునీరు ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల హాజరు,విద్యా ప్రమాణాలు,క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లు, హాస్టల్ గదులు, వంటశాలలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని,విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు,హాజరు నమోదులు, భోజన మెనూ, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, టీటీడీ భూముల రక్షణే మా ధ్యేయం : చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత


అక్షర కలం : చిట్యాల

చిట్యాల పట్టణాభివృద్ధికి, ప్రభుత్వ మరియు టీటీడీ భూమి మరియు మున్సిపాలిటీకి చెందిన భూముల రక్షణకు తాము కట్టుబడి ఉన్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ఇటీవల పట్టణంలోని 649 సర్వే నంబర్‌లోని టీటీడీ దేవస్థానం భూములు మరియు మున్సిపాలిటీ 10 శాతం ల్యాండ్లకు సంబంధించి వచ్చిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. తాము ఎదుర్కొంటున్న ఆరోపణలపై బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 16న బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పట్టణాభివృద్ధిలో భాగంగా మున్సిపల్ 10% స్థలాలు, ప్రభుత్వ భూములను వెలికితీసే ప్రక్రియ వేగవంతం చేశామని తెలిపారు. 2024 నాటి మెమొరండం ప్రకారం భూ యజమానులతో మాట్లాడి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిర్ణయం మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. పట్టణంలో కబ్జాలో ఉన్న 10 శాతం స్థలాలు , అనుమతులు లేని అనాథరైజ్డ్ వెంచర్లలోని భూములపై ప్రభుత్వ లాయర్ సలహాతో లీగల్ అడ్వైస్ తీసుకుంటున్నామని, త్వరలోనే మున్సిపల్ కౌన్సిల్‌లో కఠిన తీర్మానం ప్రవేశపెడతామని స్పష్టం చేశారు. గడిచిన ఆరు నెలల కాలంలో ముగ్గురు కమిషనర్లు మారడం వంటి సాంకేతిక కారణాల వల్ల కొన్ని పనులు ఆలస్యమయ్యాయని వివరణ ఇచ్చారు. ఒక్క ఆధారం లేకుండా తనపై, తన కుటుంబంపై వ్యక్తిగత కక్షతో నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. గతంలో కనకదుర్గమ్మ తల్లి సాక్షిగా చేసిన ప్రమాణానికి కట్టుబడి చిట్యాల రూపురేఖలు మారుస్తానని, సంకర రాజకీయాలు మాని ప్రతిపక్షాలు కూడా పట్టణాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. గుత్తా సుఖేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీరేశం ఆశీస్సులతో ప్రజాసంక్షేమం, భూముల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతానని తేల్చిచెప్పారు ఇవిలే కుల సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులకు భారీ జరిమానా

అక్షర కలం ; చిట్యాల




నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని శివగంగా స్విమ్మింగ్ పూల్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఒక యువకుడు మృతి చెందిన ఘటనలో నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరం ఏభై రెండు లక్షల పదకొండు వేల రూపాయలు పరిహారం చెల్లించాలని సంచలన తీర్పునిచ్చింది. ?చిట్యాల మండలం వట్టిమర్రి గ్రామానికి చెందిన నూనె శ్రవణ్‌కుమార్, 2024 ఏప్రిల్ 15న తన స్నేహితులతో కలసి చిట్యాల శివారులో ఉన్న శివగంగా స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లాడు. స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతున్న సమయంలో శ్రవణ్‌కుమార్‌కు తలకు తీవ్ర గాయమై నీటిలో మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు వెంటనే అతడిని బయటకు తీసి నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అతడు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ?ఈ దుర్ఘటనపై మృతుడి తండ్రి నూనె సంజీవ చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు ఎటువంటి భద్రతా చర్యలు పాటించలేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని విచారణలో తేలింది. ?బాధిత కుటుంబం న్యాయం కోసం నల్గొండ జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించింది. న్యాయవాదులు శేపూరి మధుసూదన్, ఎస్. పూర్ణచందర్‌లు బాధిత కుటుంబం తరపున రూ. 50,00,000/- పరిహారం ఇప్పించాలని వాదనలు వినిపించారు. ?ఇరుపక్షాల వాదనలు విన్న వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ శ్రీ మామిడి క్రిస్టోఫర్, సభ్యులు సంధ్యారాణి, వెంకటేశ్వర్లు.. స్విమ్మింగ్ పూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్పష్టం చేశారు. మృతుడి కుటుంబానికి నష్టపరిహారంగా రూ. 52,11,000/- లను 45 రోజులలోపు చెల్లించాలని స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులను ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.

# ఘనంగా అన్నప్రాసన,తల్లిపాల వారోత్సవాలు

## 36వ వార్డ్ బి.ఆర్.ఎస్. పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరిసునితరాము

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈరోజు గద్వాల పట్టణంలోని 36వ వార్డ్ వడ్డేవిధీ లో అన్నప్రాసన,ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు గుడ్లు. పౌష్టిక ఆహారం.సుపర్వైజర్ వెంకటేశ్వరమ్మ అద్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో 36వ వార్డ్ కౌన్సిలర్ కమ్మరి సునీత రాము పాల్గొన్ని తల్లి పాలు పిల్లలకు శ్రేష్టమైనవి.మరియు గర్భిణీలు కూడా అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక ఆహారం తప్పనిసరి



వినియోగించుకోగలరని. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వేజర్. వేంకటేశ్వరమ్మ, చాచీ.వీ. ఆజూబా, అంగన్‌వాడీ టీచర్ షామీమ్, ,ఆశావర్క్ లు లక్ష్మి, పద్మ, వార్డ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎస్ఐఆర్‌కు కేవలం ఐదు రోజులే గడువు

**అక్షరకలం: రంగారెడ్డి**



–ఆగస్టు 10లోపు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదును నిర్ధారించుకోండి
-- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి
– ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమానికి ఆగస్టు 10తో గడువు ముగియనుంది.
– ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు వెంటనే సంబంధిత లకు ఫారాలు అందజేయాలి.
– ఓటరు జాబితాలోని పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలి.
– జిల్లా వ్యాప్తంగా ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ వో లు ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు.
– ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలి.భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --సర్ ) కార్యక్రమానికి కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగస్టు 10వ తేదీలోపు తమ ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ లెవల్ అధికారులకు ( బి ఎల్ ఓ లు) తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, తప్పులులేకుండా రూపొందించేందుకు ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామి కావాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సంఘం కల్పించిన అదనపు గడువును ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారిని ( బి ఎల్ వో ) సంప్రదించి పూర్తి వివరాలతో ఫారాలను సమర్పించాలని తెలిపారు. అసంపూర్ణంగా లేదా తప్పుగా నింపిన ఫారాల వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, అవసరమైన అన్ని వివరాలను స్పష్టంగా నమోదు చేసి సమర్పించాలని సూచించారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు కూడా తమ వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తెలిపారు. పేరు, ఇంటి చిరునామా, వయస్సు, లింగం, కుటుంబ వివరాలు లేదా ఇతర సమాచారంలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని గడువులోపు సరిదిద్దించుకోవాలని సూచించారు. అవసరమైతే సంబంధిత ఎన్నికల నమోదు అధికారి ( ఈ ఆర్ ఓ ), సహాయ ఎన్నికల నమోదు అధికారి ( ఏ ఈ ఆర్ ఓ ) లేదా బూత్ లెవల్ అధికారిని సంప్రదించి సవరణలు చేయించుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలు, సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఎన్నికల నమోదు అధికారులు ( వీఆర్వోలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు ( ఏఈఆర్ఓలు), బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) కార్యాలయ వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫారాల స్వీకరణ, సందేహాల నివృత్తి, సవరణల ప్రక్రియలో సహకరిస్తున్నారని తెలిపారు. ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకుండా భారత ఎన్నికల సంఘం జారీ చేసిన అధికారిక మార్గదర్శకాలను మాత్రమే అనుసరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గడువు ముగిసే వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించడం ద్వారా చివరి నిమిషంలో రద్దీని నివారించవచ్చని చెప్పారు.
య్"ఎస్ఐఆర్ కార్యక్రమానికి కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉంది. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకం. ప్రతి ఓటరు తన వివరాలను ఒకసారి పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవడంతో పాటు ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు ఆగస్టు 10వ తేదీలోపు తప్పనిసరిగా సమర్పించాలి. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలి."' అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు.

## రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర



**మందమర్రి, ఆగస్టు 05 అక్షర కలం:**

1979 నుండి రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో 165 కుటుంబాలు ప్రతి ఏటా నిర్వహించే బోనాల జాతర బుధవారం పట్టణంలోని రాజుల రామ్ చందర్ ఇంటి నుండి మొదలై మహిళలందరూ బోనం ఎత్తుకుని మార్కెట్ పుర వీధుల గుండా మొదలై స్టేషన్ రోడ్ లోని పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం 3వ జూన్ లోని నల్ల పోచమ్మ దగ్గరికి రజక సంఘంలోని కుటుంబ సభ్యులందరూ కలిసి కేకే5 ఫిల్టర్ బెడ్ దగ్గర నూతనంగా ప్రతిష్టించుకున్న మడేలేశ్వర స్వామి ఆలయాన్ని వందలాది బోనాలతో జాతర నిర్వహించారు. అనంతరం కుల దైవమైన మడేలయ్య ఆలయం చుట్టూ ప్రదక్షనలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బాజా భజంత్రీలు, డీజే పాటల మోతలతో నృత్య ప్రదర్శనగా ఈ జాతర కన్నుల పండుగ వాతావరణంల కొనసాగింది. ఆద్యంతం భక్తి భావంతో బోనాల జాతర సాగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంగరాజుల రామ్ చందర్ మాట్లాడుతూ, మన సంస్కృతికి, కుల వృత్తుల ఆత్మగౌరవానికి బోనాల జాతర ప్రతీక. మన కులదైవమైన మడేలేశ్వర స్వామి ఆశీస్సులు, గ్రామ దేవతల కరుణా కటాక్షాలు ఉంటే రజక కుటుంబాలన్నీ వర్ధిల్లుతాయని, రజక వృత్తిదారులందరూ సంఘటితంగా ఉండి మన సంప్రదాయాలను, భక్తి భావాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. 1979 సంవత్సరంలో ప్రారంభించి రజకుల బోనాల జాతరలో 2026 సంవత్సరంలో కెకె 5 ఫిల్టర్ బెడ్ సమీపంలో తమ కుల దైవమైన మడేలయ్య దేవాలయాన్ని నిర్మించుకుని తొలిసారి బోనాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. పట్టంలోని కుల సంఘాలని సహకారం అందిస్తే ముమ్ముందు జాతర ఏర్పాట్లు మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగేపు హనుమంతు , ప్రధాన కార్యదర్శి రాగుల రాములు, క్యాషియర్ మామిడి రమేష్, చల్లా బద్రి, గుడికందుల సమ్మయ్య సభ్యులు పెనుగొండ సమ్మయ్య, కళావతి తిరుపతి, పైతర్ శ్రీను, గుడి ఓదెలు, గొడ్డుపెల్లి సారయ్య, బుక్కెర అంజి, కొత్తకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05:**

జిల్లాలో రెవెన్యూ, పౌర సరఫరాలకు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, కోటపల్లి శివారులోని సర్వే నంబర్ 389లో 1.12 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గుర్తించడం జరిగిందని, కార్యాలయ నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెన్నూరు మండల డిప్యూటీ తహసీల్దార్ తో కలిసి చెన్నూరు లోని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంను సందర్శించి ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యం తరలింపును ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయాలని గోదాం నిర్వాహకులకు సూచించారు. వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం కోసం సరఫరా చేసే బియ్యాన్ని నాణ్యతతో సమయానికి పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారుల ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. స్టేజ్-2 కాంట్రాక్టర్ తగిన సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసి బియ్యం రవాణా, సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు. అనంతరం హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సాదాబైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ధ్రువపత్రాల జారీని నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పెండింగ్ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఖమ్మం రూరల్ పోలీసులు

**అక్షర కలం/ ఖమ్మం రూరల్:**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం రూరల్ సీఐ ఎం. రాజు సూచించారు. తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన "సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రూరల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సైబర్ మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐ ఎం. రాజు మాట్లాడుతూ, అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి ఆఫర్లు, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, (ఏపీకే) ఫైళ్లు, ఫేక్ యాప్‌లను నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినా వెంటనే స్పందించకుండా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా ఱఱఱ.ఎవఎవతీఎతీఅఎవ.ఙ్రశీఙ.ఱఅ?? వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి సైబర్ భద్రతపై కరపత్రాలు పంపిణీ చేసి, పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్, (ఓటిపి)మోసాలు, ఫేక్ లింకులు వంటి మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. హరికృష్ణ, ఏఎస్ఐలు వెంకయ్య, మజీద్, వి. హెచ్.సి యశోద తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్ల సాధనకై హైదరాబాదులో ఆగస్టు 7న జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**అక్షరకలం :నల్లగొండ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి డిఎస్సి ద్వారా నియామకము పొందిన స్పెషల్ టీచర్లకు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసినారు తెలంగాణలో గత ప్రభుత్వం స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తామని చెప్పిన హామీని అమలు చేయలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన గత రెండున్నర సంవత్సరముల నుండి ప్రభుత్వానికి ఎమ్మెల్యే, మంత్రుల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. ముఖ్యమంత్రికి కూడా వినతి పత్రములు సమర్పించడం జరిగింది. కానీ స్పందించడం లేదు గత రెండున్నర సంవత్సరాల నుండి టీజీపీ జేపీసీ ద్వారా ఉద్యమిస్తున్నాం .తేదీ 7- 8 -20 26న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు సంఘాలతో ప్రమేయం లేకుండా స్పెషల్ టీచర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ స్పెషల్ టీచర్స్ మరియు పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, బెలిజిని కోటయ్య కోరినారు. ప్రభుత్వం గత మూన్నెల్లుగా ప్రీమియం బలవంతంగా వసూల్ చేస్తున్నా నగదు రహిత వైద్యం సక్రమంగా అందించడంలేదూ, మూడేండ్లైనా పి ఆర్ సి రిపోర్టే లేదు, 6 డి ఎ లు పెండింగ్లోనేవున్నాయనీ.. ప్రభుత్వం మాటలతోనే టైమ్ పాస్ చేస్తుందనీ విసిగిపోయిన టీజీపీజేఏసీ ఆగస్టు 7న ఛలో హైదరాబాద్, ఇందిరాపార్క్ పెన్షనర్ల మహాధర్నా చేయుటకై పిలుపు నిచ్చింది కావున పెన్షనర్లందరూ అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీవిజ్ఞప్తి




## నవోదయ విద్యార్థులతో ఎస్పీ ఆత్మీయ ముచ్చట్లు

**ఫౌండేషన్ డే వేడుకల్లో పాల్గొని ఉన్నత లక్ష్యాలే విజయానికి మార్గమని పిలుపు**

**మహబూబ్‌నగర్, ఆగస్టు 5. అక్షర కలం :**





గ్రామీణ ప్రాంతాల ప్రతిభను వెలికితీసి దేశానికి ఉత్తమ పౌరులను అందించడంలో జవహర్ నవోదయ విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని బండమీదిపల్లిలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం నిర్వహించిన నవోదయ ఫౌండేషన్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవరచుకోవాలని ఎస్పీ సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే విజయాలు తప్పక సొంతమవుతాయని చెప్పారు. తల్లిదండ్రులు, పాఠశాల, సమాజానికి మంచి పేరు తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వేడుకల అనంతరం ఎస్పీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారి మధ్య ఆత్మీయంగా ముచ్చటిస్తూ చదువు, భవిష్యత్ లక్ష్యాలు, ఆశయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి తన ప్రతిభను విశ్వసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ భాస్కరాచారి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## తోటపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**గ్రామదేవతకు మహిళల మొక్కులు..**

**గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం... బంక లక్ష్మి గ్రామ సర్పంచ్**

అక్షరకలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05 : సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై మోసుకుని



ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని గ్రామదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బంక లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామస్థులందరూ ఐకమత్యంతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామదేవత పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు గ్రామంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు బంక చందు. అధ్యక్షులు బోనాల కుమార్. ఉపాధ్యక్షులు బంక రాజ్ కుమార్ .శాతవేణి చందు. పోసవేణి ఎల్లయ్య . కార్యవర్గ సభ్యులు.పోసవేణి సంపత్ గెంటే అనిల్ . బంక కనకయ్య శాతవేణి శ్రీకాంత్ గ్రామ పెద్దలు, యాదవ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనవంతెనపనులనుపరిశీలించిన .మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావు,

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలంలోనిర్మాణంలోఉన్ననూతనవంతెనపనులనురాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు, బుధవారం పరిశీలించారు.వంతెన నిర్మాణపనులనునిర్వహిస్తున్నఇంజినీర్లతోమాట్లాడినమంత్రి,పనులపురోగతినిఅడిగితెలుసుకున్నారు .నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగానిర్మాణాన్నిపూర్తిచేయాలనిసంబంధితఅధికారులకుసూచించారు.అనంతరంస్థానికప్రజాప్రతినిధులు,భద్రాచలంఎమ్మెల్యేవెంకట్రావు,మంత్రికిఘనస్వాగతంపలికారు.పూల బొకే,శాలువాతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం. కృష్ణదొర,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలుపాల్గొన్నారు.ఈసందర్భంగామంత్రితుమ్మల.నాగేశ్వరరావు,మాట్లాడుతూ, భద్రాచలం అభివృద్ధే ప్రభుత్వలక్ష్యం. ప్రజలకుమెరుగైనరవాణాసౌకర్యాలు కల్పించడమే మా ధ్యేయం. నూతన వంతెన నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయి అని ఆయన పేర్కొన్నారు.



# ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుకు వెంటనే స్పందించిన అధికారులు



**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 5 :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో అప్పటి ప్రభుత్వం 1970 వ సంవత్సరంలో కొన్ని నిరుపేద కులాలకు భూములు కేటాయించింది. ఇందులో భాగంగా చాత్తాద శ్రీవైష్ణవులు అయినా వరయోగుల రామానుజం మరియు వరయోగుల లక్ష్మయ్య గార్ల పేరు మీద రెండు ఎకరాలు కేటాయించింది. వరయోగుల రామానుజం పేరు మీద ఉన్న ఎకరం భూమిని లక్ష్మయ్య చిన్న కుమారుడైన వరయోగుల శ్రీనివాస్ దొంగతనంగా కాగితాలు మాయం చేసి తన పేరు మీదకు మార్చుకున్నాడని వీరి కులస్తుడైన వరయోగుల అనంతస్వామి ఆరోపించారు. సోమవారం రోజున ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడంతో వెంటనే స్పందిచిన రెవెన్యూ అధికారులు బుధవారం రోజున మొఖాపై వచ్చి విచారణ జరిపారు. వాస్తవాలు తెలుసుకొని పై అధికారులు నివేదిక సమర్పిస్తామన్నారు. అనంతరం అనంతస్వామి మాట్లాడుతూ శ్రీనివాస్ నాకు ప్రభుత్వం భూమి కేటాయించిందని చెపుతున్నాడని, వరయోగుల లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు సుదర్శన స్వామి శ్రీనివాస్ స్వామి. వీరి తండ్రికి చెందిన ఎకరం భూమి వీరికి ఉండగా మళ్లీ ప్రభుత్వం 1969 జీవో ప్రకారం 1999 లో శ్రీనివాస్ కు ఎలా భూమి కేటాయిస్తుందని అధికారులను ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పాలన్నారు. వరయోగుల రామానుజంకు చెందిన ఎకరం భూమిని అక్రమంగా మార్పిడి చేసుకున్న వరయోగుల శ్రీనివాస్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని భూమి సర్వే నెంబర్ 762/ 8 ని పట్టా రద్దు చేయాలని కోరారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులకు వెంటనే స్పందించి విచారణ వేగవంతం చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట వరయోగుల ప్రశాంత్, మురళీధర్ స్వామి తదితరులు ఉన్నారు.

# “ప్రభుత్వ సహాయంతో మరికల్ పాఠశాలకు నూతన షూలు పంపిణీ”:




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,05)**

మరికల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యా సంక్షేమ పథకం కింద పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నూతన షూలు పంపిణీ చేసి విద్యాసహాయాన్ని మరింత బలోపేతం చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. నాగరత్నమ్మ నిర్వహించి, మరికల్ గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి,ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు కే. నాగరత్నమ్మ మాట్లాడుతూ, “సరైన పాదరక్షలు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పాఠశాల హాజరును ప్రోత్సహిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి తీసుకొస్తున్న ,ఈ ప్రయత్నం అభినందనీయం” అని పేర్కొన్నారు. సర్పంచ్ గూబ చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం మెరుగుపరచాలని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు “పాఠశాల బలోపేతం వలన గ్రామ అభివృద్ధి కూడా దిశానిర్దేశిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుడు మాట్లాడుతూ మేము ఎప్పుడూ పిల్లల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి పని చేస్తూఉంటాం అన్నారు” ఈ సహకారంతో పేద కుటుంబాల పిల్లలు కూడ సక్రమంగా పాఠశాలకు రావడం సులభమవుతుందని, దైవహితమైన విద్యార్థి హాజరు వారధి సృజన కావడంతోనే విద్యాబుద్ధి పూయుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సంతోషంగా షూలు ధరించి, భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా చదవాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# పసుపుల గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం :

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు, 05)**

పసుపుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పరిధిలో ఈరోజు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరవ శ్రీమతి నర్మద రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్లు డి. నర్సింలు, డి. పెద్ద నర్సింలు, శంకర్ పెద్ద నర్సింలు, నడిపి నరసింహులు, సంతోష అమ్మ, శిరీషమ్మ, చింతలమ్మ పాల్గొన్నారు. పాఠశాల పరిసరాల్లో మురుగు, చెత్త, మొక్కల పెరుగుదలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు.
గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ బాధ్యతగా తీసుకోవాలని, పాఠశాలలు, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామ పెద్దలు సూచించారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెరగడంతో పాటు గ్రామం మరింత సుందరంగా మారే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# దమ్మున్న లీడర్ కనుకనే వ్యక్తిగత విమర్శలు

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 05:**

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినాటి నుండి నేటి వరకు హరీష్ రావు ఎత్తి చూపిన టువంటి ప్రజా సమస్యలను పరిష్కరించలేక, సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు ఆయనపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు.బుధవారం నాడు చిన్నకోడూర్ లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లతో కలసి మాట్లాడుతూ కాళేశ్వరం జలాల పైన గాని, రైతు రుణమాఫీ పైన, హైడ్రాపైన, మైనింగ్ కుంభకోణాల పైన, భూ కుంభకోణాల పైన, ఆరు గ్యారెంటీలు అమలుపైన అటు అసెంబ్లీలో గాని ఇటు ప్రజాక్షేత్రంలో కానీ హరీష్ రావు లేవనెత్తిన ప్రజా సమస్యల పట్ల కనీస అవగాహన లేని మరియు పరిష్కరించలేని చేతకానితనాన్ని ప్రజల దృష్టి మరల్చడానికి ఆయనపై వ్యక్తిగతంగా దేవాలయాలకు వెళ్లి దర్శనాలు చేసుకుంటే దాన్ని కూడా రాజకీయం చేసి తాంత్రిక పూజలు చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు ఏమాత్రం సిగ్గు లేకుండా విమర్శిస్తున్నారు.దేవతలను అవమానించే వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయనీయం అని ఆగ్రహం వ్యక్తం చేసిన బి ఆర్ స్ నేతలు.
పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, ఆ విమర్శల కోసం దేవతలను ప్రస్తావిస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం



సమంజసం కాదని పేర్కొన్నారు.
ప్రజా నాయకుడు హరీష్ రావును విమర్శించాలనే ఉద్దేశంతో దేవతలను అవహేళన చేసే విధంగా మాట్లాడడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.
రాజకీయ లబ్ధి కోసం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ విలువలకు విరుద్ధమని విమర్శించారు.సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవతలపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసినా ప్రజలు సహించరని హెచ్చరించారు.తెలంగాణలో కరువు నివారణ, సాగునీటి అవసరాల కోసం నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టును విమర్శించే బదులు, ప్రస్తుతం రైతులకు అవసరమైన నీటిని అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.హిందూ దేవతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు వెలువడినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు ఒకే విధంగా స్పందించాలని, మత విశ్వాసాలను కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని అన్నారు.చివరగా, ప్రజల మత విశ్వాసాలను గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని, భవిష్యత్తులో ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలను నివారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కాల్వ ఎల్లం, పొచబోయిన వైకుంఠం, ధర్మాజీపేట తిరుపతి రెడ్డి, సింగిరెడ్డి వినయ్ రెడ్డి, సామల మధు, ఏలేటి నర్సింహా రెడ్డి, పంపరి కనకయ్య, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, మన్నే ఆనంద్, భాను తదితరులు ఉన్నారు.

# సెంట్రల్ ఫెర్టిలైజర్ యాప్ తోనే ఎరువుల బుకింగ్ .. వ్యవసాయ విస్తరణ అధికారి చైతన్య

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 05:**



రేపటి నుంచే ఎరువుల విక్రయానికి కొత్త విధానం అమల్లోకి వస్తుందని నంగునూరు మండలం పాలమాకుల గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి చైతన్య తెలిపారు. సెంట్రల్ ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా, డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులు బుక్ చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్టర్ ఐడి ఉన్న రైతులకే ఈ సేవ అందుబాటులో ఉంటుందని, వెంటనే నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. పాలమాకుల గ్రామంలో ఇంకా కొంతమంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి చేసుకోలేదు కావున వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.

# మండల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కోసం సీతక్కకు వినతి పత్రం అందజేసిన ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 05:**

గ్రామాలలో అసంపూర్తి పనులు పూర్తి చేయాలని ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి విజ్ఞప్తి కుల సంఘాల భవనాలు, రోడ్లు, మురుగు కాలువలు, ఎస్సీ--ఎస్టీ కాలనీల మౌలిక వసతులకు నిధులు కోరుతూ వినతి పత్రం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్లో మంత్రిని కలిశారు. మండలంలోని సుమారు 24 గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు నిధుల కొరతతో అసంపూర్తిగాఉండిపోయాయని, వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, గ్రామాల్లో కుల సంఘాల భవనాల మరియు కల్యాణ మండపల,నిర్మాణాలు పూర్తి కాకపోవడం వల్ల సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. అదే విధంగా మురుగు కాలువలు లేకపోవడం లేదా మధ్యలోనే నిలిచిపోవడంతో వర్షాకాలంలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా మారుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామీణ రహదారులు, లింక్ రోడ్లు పూర్తికాకపోవడంతో రవాణా సౌకర్యాలుదెబ్బతింటున్నాయని తెలిపారు. కొన్ని గ్రామపంచాయతీ భవనాలు, కళ్యాణ మండపాలు కూడా అసంపూర్తిగా ఉండటంతో ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందడం లేదని వివరించారు.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో తాగునీటి ట్యాంకులు, బీటీ రోడ్లు వంటి మౌలిక వసతులు అత్యవసరంగా అవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కూడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే నంగునూరు మండల గ్రామాల



రూపురేఖలు మారడంతో పాటు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని దేవులపల్లి యాదగిరి అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నంగునూర్ మండల కేంద్రం లోని పారిశుధ్య కార్మికులకు శాశ్వత గుర్తింపు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.25 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను గత ప్రభుత్వం పట్టీకంచుకోజండ చిన్న చూపు చూసిందని మన ప్రభుత్వం లో వారికి న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నవారికి న్యాయం చేయాలనీ కోరారు. అభివృద్ధి పనులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే నంగునూరు మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమై గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

# హైడ్రా కమిషనర్ సంతకం ఫోర్జరీ...

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ కళాశాలల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలి: విద్యార్థి జన సమితి డిమాండ్..




**హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం న్యూస్ ):**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ కేసులో 8 కళాశాలలకు నకిలీ ఫైర్ ఎన్ ఓ సి లతో ఇంటర్ బోర్డు అనుబంధం కల్పించడం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఈ ఘటన ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. కేవలం 8 కళాశాలలకే పరిమితం కాకుండా, అనుమానకరంగా ఉన్న మిగతా 60 కళాశాలలపై కూడా సమగ్ర విచారణ జరిపి, వాటి అనుమతులు, ఫైర్ సేఫ్టీ ఎన్ ఓ సి లు క్షుణ్ణంగా పరిశీలించాలి.ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంటర్ బోర్డు అధికారులు, సంబంధిత సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.అలాగే నకిలీ ధృవపత్రాల ఆధారంగా అనుమతులు పొందిన కళాశాలలను వెంటనే సీజ్ చేయాలి..విద్యార్థుల భద్రత, విద్యా వ్యవస్థ విశ్వసనీయత దృష్ట్యా ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకొని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాముఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర నాయకులు పేరాల ప్రశాంత్ ,ఏటెల్లి శేఖర్ యాదవ్, జిల్లపెల్లి దిలీప్ కుమార్,దప్పు గోపి , కడారి రమేష్ యాదవ్ ఓయూ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలి

**జగిత్యాల/ కొడిమ్యాల, ఆగష్టు 05: (అక్షర కలం)**



ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ్ గౌడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)తో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల పరిశీలనకు సంబంధించిన రికార్డులు, పెండింగ్ దరఖాస్తుల స్థితి, పరిశీలన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తుల పరిశీలనను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అవసరమైన సమాచారాన్ని దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గమ్మ తల్లికి ఆషాడం బోనాల ఉత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఆషాడ మాసం పురస్కరించుకొని బుధవారం దుర్గమ్మ తల్లికి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సామూహికంగా బోనాల ఊరేగింపు చేసారు. పోతరాజుల ఆటపాటలు డప్పుచప్పుల మధ్య ఊరు వాడ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో ప్రజలంతా సుఖంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రియాంక నర్సింలు,గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955